## క్లుప్తంగా

### షష్ఠి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉప సర్పంచ్ మురళీకృష్ణారెడ్డి తదితరులు

**బిక్కవోలు:** రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బిక్కవోలులో శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి మహోత్సవాల సందర్భంగా పోస్టర్, బుక్‌లెట్, కరపత్రాలు ఆవిష్కరణ శుక్రవారం రాత్రి జరిగింది. స్థానిక ఉప సర్పంచ్ డాక్టర్ జంగా మురళీకృష్ణారెడ్డి ఆవిష్కరణ గావించారు. ఈ నెల 18న స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీగణపతి ఆలయ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి నాగశ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి, పార్టీ నాయకులు గువ్వల సత్తిరెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### చీరల పంపిణీ

**రంగంపేట:** క్రిస్మస్ సందర్భంగా మండల వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు కుసుమంచి కృష్ణంరాజు సమకూర్చిన చీరలను జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్ శుక్రవారం కృష్ణంరాజు ఇంటివద్ద పంపిణీ చేశారు. మల్ల సీతారత్నం, నలమాటి కాంతరత్నం, పి. సుహాసిని పుష్పరాజ్, రత్నం బాబు, అరుణ్‌కుమార్, జాన్‌పాల్, వరప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణార్జున, అడబాల కొండయ్య పాల్గొన్నారు.

### ఘనంగా కార్తిక దీపోత్సవం



దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

**రాజానగరం:** స్థానిక ముత్యాలమ్మ వారి ఆలయం వద్ద శుక్రవారం కార్తిక దీపోత్సవం జరిగింది. పలువురు మహిళలు పాల్గొని ఓంకారం, స్వస్తిక్, త్రిశూలం తదితర ఆకృతుల్లో దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించారు. సీఐ కాశీవిశ్వనాథ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దూలం పెద్ద, బీజేపీ నాయకుడు మెది సత్తిబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

### సారా బట్టీలపై దాడులు

**రాజమహేంద్రవరం రూరల్/రాజానగరం:** రాజానగరం మండలం చక్రద్వారబంధంలో శుక్రవారం సారా బట్టీలపై విస్తృతంగా దాడులు నిర్వహించామని ఎస్ఈబీ సౌత్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.హనుశ్రీ తెలిపారు. ఈ దాడుల్లో ఆ గ్రామానికి చెందిన మట్టా మణికంఠ, సారా తయారీకి బెల్లం సరఫరా చేస్తున్న కొవ్వూరు మండలం వాడపల్లికి చెందిన కుంపట్ల కృష్ణను అరెస్టు చేశామన్నారు. 105 లీటర్ల సారా, 80 కిలోల బెల్లం, రెండు సెల్‌ఫోన్లు, ఒక మోటార్ సైకిల్, గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

### మనోధైర్యంతో ముందుకు సాగాలి

**పెదపూడి:** ప్రత్యేక అవసరాల గల పిల్లలు మనోధైర్యంతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. జి.మామిడాడ గ్రామంలో భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ముందుగా క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. చిన్నారులకు నిర్వహించిన సాంస్కృతిక, వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన, విజేతలకు స్థానిక లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన బహుమతులను వారికి అందజేశారు. ఎంపీపీ కేతా తులసి, క్లబ్ అధ్యక్షుడు కె.శ్రీనివాసు, బీకేసీ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ నల్లమిల్లి సురేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఎస్.వెంకటరెడ్డి, సీఆర్‌పీ బీర విజయకుమార్ పాల్గొన్నారు.

### శనగపంట పరిశీలన

**రంగంపేట:** నీటమునిగిన శనగ పంటను శాస్త్రవేత్తలు పరిశీలించారు. వడిశలేరులో శుక్రవారం ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు నందకిషోర్, అచ్యుతరాజులు శనగ మొక్కలను పరిశీలించి వేరుకుళ్లు, ఆకుమచ్చ తెగుళ్లను గుర్తించారు. ఈ తెగుళ్ల నివారణకు హెక్సాకోనజోల్ 2 మిల్లీలీటర్లు లేదా ప్రోపికోనజోల్ ఒక మిల్లీలీటరు లేదా ఇనుము ధాతులోప సవరణకు ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రాములు, సిట్రిక్ యాసిడ్ 0.5 గ్రాములు, యూరియా 20 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

# అన్నదాతలకు తోడుగా ఉంటాం..



ఇనుగంటివారిపేటలో నీట మునిగిన పొగాకు పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- ముంపు ప్రాంతాల్లో విస్తృత పర్యటన

**సీతానగరం/మధురపూడి:** మిచాంగ్ తుపాన్ ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. శుక్రవారం సీతానగరం మండలం కాటవరం, ముగ్గళ్ల, రఘుదేవపురం, రాపాక, చినకొండేపూడి, ఇనుగంటివారిపేట, కోరుకొండ మండలం కోటికేశవరం, శ్రీరంగపట్నం, మునగాల, గుమ్ములూరు, బుచ్చెంపేట తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మమేకమై వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు తుపానుతో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కోరుకొండ, సీతానగరం మండలంలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఏజెన్సీ పరీవాహక ప్రాంతమైన రంపచోడవరం నుంచి 650 చదరపు కిలోమీటర్ల క్యాచ్మెంట్ ఏరియా, సూరంపాలెం ప్రాజెక్ట్ నుంచి మిగులు జలాలు దిగువ ఉన్న పంట పొలాలకు చేరడంతో వేలాది ఎకరాలు నీట మునిగాయన్నారు. తుపానుతో నష్టపోయిన రైతులకు మానవత్వంతో చేయూత అందించాలనే సీఎం జగన్ స్పష్టమైన ఆదేశాలతో అన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. రంగు మారిన, తడిచిన, తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. అగ్రికల్చర్, రెవెన్యూ, ప్రజాప్రతినిధులు, నాయకులు క్షేత్రస్థాయిలో ఉండి రైతులకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తూ ధాన్యాన్ని తరలించే ప్రయత్నం చేశారన్నారు. వరి, మొక్కజొన్న, పొగాకు, జొన్న, శెనగలు, మినుము, సన్‌ఫ్లవర్, అరటి, కూరగాయలు, పాదుల పంటలకు భారీ నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ప్రయోజనాలు కల్పించలేదని, నేడు ముఖ్యమంత్రి జగన్ నిరంతరం పర్యవేక్షిస్తూ ఆదుకుంటున్నారన్నారు. అయినా ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, తుపాన్ వచ్చిన నాటి నుంచి నేటి వరకూ ప్రభుత్వం అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి, బాధితులకు సహాయ సహకారాలు అందించిందని ఎమ్మెల్యే వివరించారు. ఏడీఏ మల్లికార్జునరావు, ఏఓలు కె.సూర్యరమేష్, గౌరి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మండల కన్వీనర్లు ఘంటా శ్రీనివాస్, అడపా కనకరాజు, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, జెడ్పీటీసీ సభ్యులు చల్లమళ్ల వెంకటలక్ష్మి, కర్రి నాగేశ్వరరావు, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు, కంటె వినయ్ తేజ, నక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన రైతులందరినీ ఆదుకుందాం

- అధికారులతో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**మధురపూడి:** మిచాంగ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు అధికారులు నివేదికలను తయారు చేయాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆదేశించారు. శుక్రవారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాలులో వరద ముంపుతో జరిగిన నష్టంపై ఏడీ మల్లికార్జునరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ కోరుకొండ, సీతానగరం మండలాల్లో ఏడు వేల హెక్టార్ల విస్తీర్ణంలోని వరి, మొక్కజొన్న, పొగాకు, పొద్దుతిరుగుడు, మినుము, పత్తి, జొన్న పంటల రైతులు నష్టపోయారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా అధికారులు సమన్వయంలో పనిచేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. ఈ-క్రాప్ నమోదు కాని పంటలకు నమోదు ప్రక్రియ జరిపించాలని, కౌలు రైతులకు కార్డులు ఇచ్చి పరిహారాన్ని అందించాలన్నారు. రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలన్నారు. పొగాకు పంట నష్టం కూడా ఎక్కువ జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు ప్రకటించిందని, కేంద్రం ద్వారా మరింత రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. గండ్లు పడిన కాలువలకు మరమ్మతులు నిర్వహించాలని సాగునీటి శాఖ అధికారులకు సూచించారు. తుపానుకు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఆరోపణలకు చేయడం సరికాదన్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి మాధవరావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సుజాత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్‌తేజ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

## తెలుగు మహాసభలను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు

**రాజానగరం:** మన భాష, మన యాసలను మర్చిపోతున్న ఈ రోజులలో ప్రాచీన తెలుగు భాష గొప్పదనాన్ని, సంస్కృతిని వెలుగులోకి తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు సంయుక్త ఆధ్వర్యంలో వచ్చే నెల 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల నిర్వహణపై గైట్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సభలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.

### కులగణన పారదర్శకంగా చేయాలి

**గోకవరం:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనను అధికారులు పారదర్శకంగా చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, ఎంపీడీఓ కె.పద్మజ్యోతి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కులగణనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎటువంటి తప్పులు, అవకతవకలు లేకుండా కులగణన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, ఎంఈఓ బి.గౌరమ్మ, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కృషి



లబ్ధిదారు లక్ష్మికి ఆటో తాళాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

**అనపర్తి:** ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ప్రారంభించిన నాటి నుంచి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉన్నతి మహిళా శక్తి పథకం ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్సార్ కేపీ శాఖల ద్వారా బిక్కవోలుకు చెందిన శ్రీ మహాలక్ష్మి మహిళాశక్తి సంఘం సభ్యురాలు బొండపల్లి లక్ష్మికి మంజూరు అయిన ఆటో రిక్షాను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

### ఉచిత పశు వైద్య శిబిరం

**సీతానగరం:** స్థానిక సచివాలయం-1 పరిధిలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన శిబిరంలో డాక్టర్లు భానుతేజ, వనితలు 150 పశువులకు సేవలు అందించారు. 120 పశువులకు దమ్మ వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేశారు. మేకలు, గొర్రెలతో నట్టల నివారణ మాత్రలు మింగించారు. అనంతరం ఆత్మ చైర్మన్ పెదపాటి డాక్టర్‌బాబు చేతుల మీదుగా రైతులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఏడీ పి.ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



కైకవోలులో ర్యాలీ చేస్తున్న అధికారులు, నాయకులు

**పెదపూడి:** కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామాల్లో నిర్వహిస్తున్నారని ఎంపీడీఓ వివిసాయిబాబు అన్నారు. కైకవోలు, కుమారప్రియం గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వివిధ శాఖాధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను శాఖాల వారీగా వివరించారు. వీటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ మురముళ్ల వెంకటరమణ, ఈఓపీఆర్డీ ఎంసత్యనారాయణరెడ్డి, సర్పంచులు కేవీవీ సత్యనారాయణ, బీరద వీరవెంకటసత్యనారాయణ, కైకవోలు ఉప సర్పంచ్ కె.వీరశంకర్, సచివాలయ కార్యదర్శి చిన్ని పాల్గొన్నారు.

**కోరుకొండ మండలంలో..**

**మధురపూడి:** కోరుకొండ మండలం బుచ్చెంపేట, గుమ్ములూరు గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ పీఎస్ నరేష్‌కుమార్, దోసాకాయలపల్లి పీహెచ్‌సీ వైద్యుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

**నేడు రాజానగరంలో..**

**రాజానగరం:** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక గ్రామ సచివాలయం వద్ద ప్రారంభమవుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. వైద్య శిబిరాలు, పౌష్టికాహార ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.




### లోక కల్యాణం కోసమే ఏకాహం

**రంగంపేట:** లోక కల్యాణం కోసమే గ్రామ ఇలవేల్పు ఉమారామలింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో ఏటా ఏకాహ భజనలు చేస్తున్నామని శ్రీదేవి బాలభక్త సమాజం భజన గురువు పోతుల వీర సుందరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏకాహ భజనలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు వివివి మాణిక్యం, మండవల్లి గుప్తా, గారపాటి ప్రసాద్, కంటిపూడి సాయి, యలమాటి వెంకన్న, జగతం సత్యనారాయణ, కంచుమర్తి కాలేష్ పాల్గొన్నారు.

### 108 సేవలపై అవగాహన

**సీతానగరం:** చినకొండేపూడిలో 104, 108 వాహనాల ఉపయోగాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం చినకొండేపూడిలో 104 వైద్య శిబిరం నిర్వహించారు. 108 అంబులెన్స్ ఈఎంటీ ఎస్.సునీత, పైలట్ ఎ.మణికుమార్‌లు పలు అంశాలు వివరించారు.

### ఇల్లు కూలిపోయిన బాధితుడికి సాయం

**రంగంపేట:** మండల పరిధిలోని మర్రిపూడి గ్రామంలో తుపాను కారణంగా కురిసిన వర్షాలకు గ్రామానికి చెందిన పబ్బిన గోవిందరాజు పెంకుటిల్లు కూలిపోయింది. బాధితుడికి ప్రభుత్వం అందించిన రూ.10 వేలను ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి, గ్రామ సర్పంచ్ వేము మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం బాధితునికి వీఆర్‌ఓ రుద్రరాజు అందించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా నవరత్నాల వెలుగులు



సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి
- అనపర్తి గ్రామ సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం

**అనపర్తి:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో ప్రతీ ఇంట నవరత్న వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి గ్రామ సచివాలయం-2 పరిధిలో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లారు. ఏఎంసీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లిన ఎమ్మెల్యే ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం మూడున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, పథకాల వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరు, వలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

**సంక్షేమ ప్రజలంతా సుభిక్షం**

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరి గడప గడపకూ అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ సాయం అందని ద్రాక్షలా ఉండేదన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకూ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. సర్పంచ్ వారా కుమారి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బండారు శ్రీనివాస్, ఏడుకొండలు, ఉపసర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, పాలమూరు మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి, పంచాయతీ వార్డు సభ్యురాలు సూర్యకుమారి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

**పెదపూడి:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరాయంగా ప్రజలకు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే చేసుకుందామని ఎంపీపీ కేతా తులసి అన్నారు. వేండ్రలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామ సభ నిర్వహించారు. ఎంపీపీ తులసి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. నోడల్ అధికారి ఎం.సత్యనారాయణరెడ్డి, సర్పంచి కోసూరి వాసు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, సచివాలయం సుంకర వీరస్వామి నాయుడు, రాజుపాలెం ఉప సర్పంచి నాగుమళ్ల వీరభద్రరావు, కోసూరి సూరిబాబు పాల్గొన్నారు.

**వైఎస్సార్ సీపీతోనే ప్రజలకు మేలు**

**బిక్కవోలు:** వైఎస్సార్‌సీపీతోనే ప్రజలు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి పోతుల ప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఊలపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా జగన్న ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం1 పరిధిలో లబ్ధిదారులకు రూ.24,00,99,911 లబ్ధి చేకూరిందన్నారు. సర్పంచ్ బండారు రమ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, వైస్ ఎంపీపీ పెంకె మంగయ్యమ్మ, కొమరిపాలెం ఉపసర్పంచి కొవ్వూరి సత్యానారాయణరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గంధ్రాల విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



వేండ్రలో సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

